# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS
www.veguchukkanews.com

నిజామాబాద్ నవంబర్ 05 మంగళవారం 2024
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 108

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ మండిపాటు



## గత పదేళ్లుగా విద్యారంగం

# నిర్లక్ష్యం

**గాడిన పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం**

**విద్యార్థులతో సీఎం రేవంత్ ఇష్టాగోష్టి**

హైదరాబాద్: గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకే విప్లవాత్మక నిర్ణయాలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. విద్యార్థులతో సీఎం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. యువజన సంఘాలు బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించేలా చొరవ చూపాలి. స్కూల్స్, కాలేజీల్లో డ్రాప్ అవుట్స్ సంఖ్య తగ్గాలి. ఇది యువతపై ఉన్న అతి పెద్ద బాధ్యత. యువతరం విద్యను నిర్లక్ష్యం చేయొద్దు. గంజాయి, డ్రగ్స్ లాంటివి పెను ప్రమాదకరం. అలాంటి వ్యసనాల బారిన పడొద్దు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి. కొన్ని రాజకీయ పార్టీలు రెచ్చగొట్టే విధంగా చేసే ప్రకటనలు నమ్మొద్దు. విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమే. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారు. సామాజిక స్పృహతో సమాజానికి సేవచేసే వారు సమాజంలో హీరోలు అవుతారు. పాఠశాలల్లో విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు గ్రూప్ డిస్కషన్స్ ఏర్పాటు చేయాలి. ఉన్నత చదువులు చదవాలి.. తెలంగాణ పునర్నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## జార్ఖండ్‌లో హోరెత్తిన

# ప్రచారం




2లో

- ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- లాక్కున్న భూములను తిరిగి ఇచ్చే బాధ్యత మాదే
- పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- జార్ఖండ్‌ను వ్యతిరేకించిన ఆర్జేడీతో జెఎంఎం పొత్తు
- ఇక రాష్ట్రంలో అధికారం తమదే అన్న మోడీ
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని

## 24 గంటల కరెంట్ ఘనత కెసిఆర్‌దే


2లో

**తప్పుదోవ పట్టించేలా కాంగ్రెస్ ప్రచారం**

**మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**


2లో

## మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

## అప్రజాస్వామికం

**అరెస్టు తీవ్రంగా ఖండించిన బండి సంజయ్**

## ప్రజల ముందుకొచ్చే

# దమ్ముందా?

**మీరిచ్చిన హామీలేమైనయ్ రాహుల్‌గాంధీ?**

**నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాల హామీ ఏది?**

**సొంత ట్యాక్స్‌లు వసూలు చేస్తున్న సీఎం, మంత్రులు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ**

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ కబంధ హస్తాల్లో చిక్కుకొని తెలంగాణ రాష్ట్రం విలవిలలాడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టాను మించిపోయాయని ధ్వజమెత్తారు.

రాష్ట్ర ప్రజలను నయవంచన చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి హింసించే పులకేశిలా వ్యవహరిస్తున్నా కాంగ్రెస్ అధిష్టానం ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మంగళవారం రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆయనను ఉద్దేశిస్తూ కేటీఆర్ సోమవారం సుదీర్ఘ బహిరంగ లేఖ విడుదల చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలోనే తెలంగాణ వందేళ్ల విధ్వంసానికి గురైందని, అధికారంలోకి వచ్చిన తర్వాత తడిగుడ్డతో రాష్ట్ర ప్రజల గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మోసగించడమే కాంగ్రెస్ నైజం

ప్రజలను నమ్మించి మోసం చేయటమే కాంగ్రెస్ నైజమని, ఆరు గ్యారంటీల పేరుతో ఆ విషయాన్ని మరోసారి నిరూపించిందని కేటీఆర్ విమర్శించారు.



## జాయింట్ వెంచర్స్‌పై ప్రత్యేక కమిటీ



హైదరాబాద్: ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (జాయింట్ వెంచర్స్)లోని ఆస్తులపై ఉన్న వివాదాల పరిష్కారానికి నలుగురు ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని వెంటనే నియమించి ప్రభుత్వానికి ఆదాయం పెంచాలని అధికారులను 'వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం' ఆదేశించింది. వాటిపై ఉన్న వివాదాల పరిష్కారాలను సూచిస్తూ ప్రభుత్వానికి ఈ కమిటీ వారం రోజుల్లో కార్యాచరణ ప్రణాళికను అందజేయాలని సూచించింది. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటయ్యే ఈ కమిటీలో మున్సిపల్, గృహనిర్మాణ, న్యాయశాఖల కార్యదర్శులను సభ్యులుగా నియమించాలని ఉపసంఘం సూచించింది. సోమవారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో విలువైన ఆస్తులున్నా వాటిపై ప్రభుత్వానికి ఆదాయం రాకుండా కొందరు ప్రైవేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారని, దీంతో కేసులు పెండింగులో ఉండి ప్రభుత్వానికి ఆదాయం సమకూరడం లేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఇలాంటి ఆస్తుల వివరాలు సేకరించి, వివాదాల పరిష్కారానికి కమిటీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాము హైదరాబాద్ నగరం నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) బయటకు వెళ్తామని కాలుష్యం వెదజల్లే పరిశ్రమల నిర్వాహకులు ఇటీవల ఉపసంఘానికి విన్నవించారు. ఈ విజ్ఞప్తులు పరిశీలించి ఓఆర్ఆర్ బయట పరిశ్రమలు స్థాపించేలా వారికి సహకరించాలని ఉపసంఘం సూచించింది. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్లాట్ల వేలంపై అధికారులను ఉపసంఘం వివరాలు అడిగి తెలుసుకుంది. ముందు కొంత భాగాన్ని వేలం వేసి ప్రభుత్వ ఖజానాకు గరిష్ఠ ఆదాయం సమకూరేలా చూసిన తర్వాతే ముందుకెళ్లాలని సూచించింది. రాజీవ్ స్వగృహ ప్లాట్లపై మంత్రులు సమీక్షించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అయిదెకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటయ్యేలా పారిశ్రామిక పార్కు నిర్మించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

**లోతైన లోయలోపడ్డ బస్సు 36 మంది ప్రయాణికులు మృతి**



**నైనిటాల్:** ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. ఓవర్‌లోడ్‌తో కూడిన బస్సు లోతైన లోయలో పడడంతో 36 మంది ప్రయాణికులు మరణించారు.మరో 19 మంది గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సహా పలువురు నేతలు సంతాపం తెలిపారు. మరోవైపు.. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఢిల్లీలో తన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని సంఘటనాస్థలానికి బయలుదేరారు. బాధితులకు ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు మెజిస్ట్రేట్ విచారణకు కూడా ఆదేశించారు. ఈ ప్రమాద ఘటనపై పౌరీ, రాంనగర్‌లోని ఏఆర్‌టీఓలను వెంటనే సస్పెండ్ చేశారు. గర్వాల్ ప్రాంతంలోని నౌరీ నుంచి కుమావోన్‌లోని రామ్‌నగర్‌కు బస్సు వెళుతున్నట్లు సమాచారం.

## విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ మండిపాటు



చెన్నై: తమిళ స్టార్ నటుడు విజయ్ దళపతి రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. తమిళగ వెట్రి కళగం పేరుతో పార్టీని ప్రకటించారు. గత నెల తొలిసారి భారీ బహిరంగ సభను కూడా నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆదివారం తమ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో 26 తీర్మానాలను ఆమోదించారు. ముఖ్యంగా 'వన్ నేషన్, వన్ ఎలక్షన్', నీట్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే సమయంలో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై విజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. స్టాలిన్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. డీఎంకే ఎన్నికల మేనిఫెస్టో అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతో అబద్ధాలతో నిండిపోయిందని వ్యాఖ్యానించారు. అయితే, విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ తాజాగా స్పందించారు. ఎన్నికల హామీలను చాలా వరకూ నెరవేర్చినట్లు స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని కొందరు వాదిస్తున్నారు. మేము చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చాం. మిగిలిని ఒకటి లేదా రెండు త్వరలోనే అమలు చేస్తాం' అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో విజయ్‌పై స్టాలిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'కొత్త పార్టీలను ప్రారంభించే వారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు. దాని గురించి మాకు ఆందోళన లేదు. విమర్శలను మేం పట్టించుకోం. వారిని మాధానాలిచ్చి మా సమాయన్ని వృథా చేసుకోవాలనుకోవడం లేదు. ప్రజల ప్రయోజనం కోసం పనిచేయడమే మా పని. నాలుగేళ్ల ప్రభుత్వ విజయాల గురించి ఆలోచించాలని వారికి నేను వినమ్రంగా చెప్పాలనుకుంటున్నాను' అని స్టాలిన్ పేర్కొన్నారు.

## కార్తీక తొలి సోమవారం కిటకిటలాడిన శైవక్షేత్రాలు



హైదరాబాద్: కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెలంగాణలో వేములవాడ, కోటి లింగాల, కాళేశ్వరం, ధర్మపురి, బాసరలతోపాటు ప్రధానా లయాలకు తెల్లవారు జాము నుంచే భక్తులు భారీగా చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దసంఖ్య లో కార్తిక దీపాలను వెలిగించారు. ఇక వేయి స్తంభాల గుడిలో భక్తులరద్దీ నెలకొంది. భక్తులు శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే ఎపిలో పంచారామ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి తదితర క్షేత్రాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. పలు ఆలయాలతో పాటు, నదీతీరాల్లో భక్తుల సందడి కనిపించింది. పుణ్యస్నానాలు చేసి శివుడికి అభిషేకాలు నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి క్షేత్రంలో సోమావరం కూడా భారీగా భక్తులు తరలి

వచ్చారు. కార్తీక మాసం సోమవారం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. సత్యనారాయస్వామి వ్రతాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధన స్థలాల్లో భక్తులతో రద్దీ నెలకొంది. కొండపైన గర్భాలయంలో పాంచనారసింహులతోపాటు శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట తదితర ప్రాంగణాలు భక్తులతో రద్దీగా మారాయి.

## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు



న్యూఢిల్లీ : ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడంపై ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, కళ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్‌ని దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో గ్రాప్ పాలసీని అమలులోకి తీసుకువచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. ఇందులో బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడంతో మార్నింగ్ వాక్ చేయడం మానేస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ గురువారం వ్యాఖ్యానించారు. శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి ఇంట్లోనే ఉండటమే మంచిదని, ఉదయాన్నే బయటకు వెళ్లకుండా ఉండాలని డాక్టర్ సలహా ఇచ్చారన్న ఆయన.. వాయుకాలుష్యం పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

## 24 గంటల కరెంట్ ఘనత కెసిఆర్‌దే



**హైదరాబాద్:** 24 గంటల కరెంటు విషయంలో దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్న జాతీయ కాంగ్రెస్ వైఖరిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ్విపోదురు గాక, నాకేం సిగ్గు అన్నట్టుంది కాంగ్రెస్ పార్టీ తీరు ఉన్నదని ఎద్దేవా చేశారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని చెప్పారు. 2018, జనవరి 1 నుంచే రాష్ట్రంలో అన్నదాతలకు 24 గంటల ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కానీ, ఆ ఘనత కూడా తమదేనంటూ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శిచారు. గతంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు దండగ అని, మూడు గంటల కరెంటు సరిపోతుందని రైతు వ్యతిరేక వైఖరిని ప్రకటించిన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. ఇప్పుడేమో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఓట్ల కోసం కేసీఆర్ అందించిన 24 గంటల ఉచిత కరెంటు ఘనతను తమ ఖాతాలో వేసుకుంటూ దేశవ్యాప్తంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధిని చూపించుకునే ముఖం లేక, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధిని చూపించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి, మోసపూరిత విధానానికి మరో నిదర్శనమని చెప్పారు.

# జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం



రాంచీ: ఝూర్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం హోరెత్తుతోంది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ చాయిబసలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఝూర్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్జేడీ ఆదివాసీలపై అనాగరిక నేరాలకు పాల్పడ్డాయని ధ్వజమెత్తారు. ఆనాడు ఝూర్ఖండ్ ఏర్పాటును ఆర్జేడీ వ్యతిరేకించిందన్న ప్రధాని.. ఇప్పుడు జేఎంఎం దాని ఒళ్లో కూర్చొందంటూ చురకలంటించారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని చరిత్ర లిఖిస్తామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఝూర్ఖండ్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చొరబాటుదారులను అడ్డుకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అక్రమంగా లాక్కున్న భూమిని తిరిగి ఆదివాసీ మహిళల పేర్లపై బదలాయించేలా చట్టాన్ని తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి ఓటు బ్యాంకుకు అప్పగించేందుకు చూస్తోందని, ఓటు బ్యాంకు కోసం ఝూర్ఖండ్ జనాభా మార్చే విషయంలో జేఎంఎం-కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. పేదల కష్టాలను దగ్గర నుంచి చూశానన్న మోదీ.. అందుకే పదేళ్లలో పేదల కోసం పథకాలు అమలు చేస్తున్నామ న్నారు. ఈ పథకాల ఫలితంగానే పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం చాలా కాలంగా ఆదివాసీ సమాజాన్ని పేదరికంలోనే ఉంచాయని ఆక్షేపించారు. ఝూర్ఖండ్‌లో పేదరిక నిర్మూలనకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచు కుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు.

ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార్ఖండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులకు జేఎంఎం-కాంగ్రెస్- ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం,


కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే సీతా సోరెన్‌ను అవమానించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దేశంలోని మహిళలను కించపరిచిందన్నారు. జేఎంఎం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యువతను రిక్రూట్‌మెంట్ మాఫియాకు అప్పగించి.. పేపర్ లీక్‌లతో వారి భవిష్యత్తు నాశనం చేస్తోందని మోదీ మండిపడ్డారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కూడా కాంగ్రెస్ ఆలోచించలేదని.. ఈ పని ఎన్డీయే చేసిందన్నారు.

# పోలీసులు అలసత్వం వీడాలి



కాకినాడ: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏమాత్రం బాగోలేదని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. లైంగికదాడికి తెగబడే వారికి కఠిన చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై సీఎం చంద్రబాబు, నేను ప్రత్యేక దృష్టిసారించాం. అయినప్పటికీ కొందరు పోలీసులు అలసత్వం వీడటం లేదు. నిజాయితీగా పనిచేయాలని చెబితే మీనమేషాలు లెక్కిస్తున్నారు. మూడేళ్ల చిన్నారిని రేప్ చేసి చంపేస్తే కులం గురించి మాట్లాడుతున్నారు. కొందరు ఐపీఎస్ అధికారులు క్రిమినల్స్‌ను వెనకేసుకుని వచ్చేలా వ్యవహరిస్తున్నారు. నేను హోం శాఖను తీసుకుంటే పరిస్థితి మరోలా ఉంటుంది. ధైర్యం లేనివారు పోలీసులుగా ఉండటం ఎందుకు అని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల జరుగుతున్న ఘటనలకు హోం మంత్రి అనిత బాధ్యత వహించాలని కోరారు. సంబంధిత మంత్రులు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. చలనం లేకుండా ఉంటే క్రిమినల్స్ రెచ్చిపోతారని చెప్పుకొచ్చారు. పరిస్థితి ఇలానే ఉంటే తానే హోంమంత్రి బాధ్యతలు తీసుకోవాల్సి వస్తోందని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలులో అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...అత్యాచార నిందితుల్ని పోలీసుల వేగంగా అరెస్టు చేయక పోవడంపై జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిఠాపురం పర్యటనలో ఉన్న ఆయన పోలీసుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉంబోవన్నారు. అత్యాచార నిందితుల్ని అరెస్టు చేయడానికి కులం ఎందుకు అడ్డం వస్తోందని ఆయన ప్రశ్నించారు. అత్యాచార ఘటనలకు హోంమంత్రి బాధ్యత తీసుకోవాలన్నారు. అదే తాను హోంమంత్రిగా బాధ్యతలు తీసుకుంటే పరిస్థితి వేరుగా ఉండేదన్నారు. జిల్లా అధికారులు, ఎస్పీలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారు. తాము ఎవరినీ వెనకేసుకు రావడం లేదని మీరు కూడా వెనుకేసుకురావొద్దని స్పష్టం చేశారు. మాది ప్రతీకార ప్రభుత్వం కాదని .. అలాగని చేతకాని ప్రభుత్వం కాదన్నారు. అక్కడ ఫార్మా పరిశ్రమతో వ్యర్థాలు, పిల్లలపై లైంగికదాడుల గురించి ప్రస్తావించారు. ఫార్మా పరిశ్రమ వ్యర్థాలతో మత్స్య సంపదకు జరుగుతున్న నష్టంపై పరిశీలిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. పిల్లలపై లైంగికదాడులు జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ లాగా వ్యవహరిస్తే పరిస్థితి అదుపులోకి వస్తుంది. డీజీపీ ఇంటిలెజెన్స్ అధికారులు బయటకు వస్తే ప్రజలు మమ్మల్ని తిడుతున్నారు. క్రిమినల్స్‌ను అరెస్టు చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదు. నాకు డిప్యూటీ సీఎం పదవి, ఎమ్మెల్యే పదవి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. వసతి గృహాల్లో ఉండే అమ్మాయిలను కొందరు అధికారులు ఇబ్బంది పెడుతున్నారనే విషయం నా దృష్టికి వచ్చింది. ఎంతమంది కూటమి ఎమ్మెల్యేలు అక్కడికి వెళ్లారు. ఇసుకలో ఎంత వస్తుందని కొందరు ఎమ్మెల్యేలు అడుగుతున్నారు తప్ప ఇలాంటి వాటిపై దృష్టిసారించడం లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. 'ఇసుక బ్లాక్ మార్కెట్ జరుగుతుంటే ఎదురు తిరగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అందరికీ తినడం అలవాటైపోయింది. దాన్ని మార్చడానికి సీఎం చంద్రబాబు, నేను ప్రయత్నిస్తున్నాం. మీ సొంత అవసరాలకు ఇసుక కావాలంటే బండి లేదా ట్రాక్టర్ తీసుకువచ్చి ఉచితంగా తీసుకువెళ్లండి. పిఠాపురం ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తాం. అందుకోసం 39.76 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఉన్నాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. శాంతిభద్రతలు చాలా కీలకమైనవని పవన్ కల్యాణ్ అన్నారు. సమాజంలో చిచ్చు పెట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భావ ప్రకటనా స్వేచ్ఛ అంటున్నారని విమర్శలు గుప్పించారు. పదే పదే మాతో చెప్పించుకోవద్దని పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు జరుగుతున్న తప్పిదాలన్ని గత ప్రభుత్వ వాసరత్వాలేనన్నారు. పవన్ కల్యాణ్ ఇదే సమావేశంలో ఇసుకతో పాటు ఇతర విషయాల్లో జరుగుతున్న అంశాలు, వస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా ఇప్పుడు జరిగితే సహించే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ తాను హోంమంత్రిని అయితే అనే ప్రస్తావన రావడం కలకలం రేపుతోంది. అదే సమయంలో హోంమంత్రి అనిత కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన చెప్పారు. అనిత హోంమంత్రిగా సమర్థంగా పని చేయడం లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏపీలో పలు చోట్ల అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. వీటిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారా లేదా అన్న అంశంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పిఠాపరంలోనూ ఓ టీడీపీ నేత మహిళపై అత్యాచారం చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఆయనను అరెస్టు చేశారు. పవన్ కల్యాణ్ ఒక్క పిఠాపురం గురించి మాత్రమే కాకుండా.. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఘటనలపై స్పందించారని అంటున్నారు. అయితే అత్యాచార నిందితుల్లో అరెస్టులు ఆలస్యం అవుతున్న విషయాన్ని పవన్ ప్రస్తావించారని.. అంటున్నారు. ఏదో కేసు విషయంలో పవన్ కల్యాణ్‌కు కులం కారణంగా నిందితుల్ని అరెస్టు చేయలేదన్న సమాచారం అంది ఉంటుందని .. అదుకే ఆయన ఇలా స్పందించారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పవన్ స్పందనతో పోలీసులు అధికారులు ఎంత వేగంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అప్రజాస్వామికం



అరెస్టు్ను తీవ్రంగా ఖండించిన బండి సంజయ్

**హైదరాబాద్:** పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేపట్టిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో ఆందోళనలను అణదొక్కాలని చూడటం అవివేకమన్నారు. అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు అప్పుల పాలవడానికి కారకులు భారాస, కాంగ్రెస్ పార్టీలేనన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట తప్పిందని విమర్శించారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని విన్నవించినా చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూస్తారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్, భారాస పార్టీలకు మాజీ సర్పంచ్ కుంటుంబాల ఉసురు తగులుతుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్ఆర్ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. భారాస పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తామని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కనీసం ఐదుగురు విదేశీయులను భారత్‌లో పర్యటించేలా కృషి చేయాలని ఎన్నారైలకు ఆయన సూచించారు.

# శకుంతలదేవి స్ఫూర్తితో గణితంపై ఆసక్తిని పెంచుకోవాలి.

## - సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.











**వేగుచుక్క న్యూస్, సిరికొండ, నవంబర్ 4:**

గణితమే జీవితంగా భావించిన అపర మేధావి, మానవ గణన యంత్రం శకుంతల దేవి స్ఫూర్తితో విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలని సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. ప్రపంచ ప్రసిద్ధ గణిత, ఖగోళ జ్యోతిష్య శాస్త్రవేత్త, 'హ్యూమన్ కంప్యూటర్' శకుంతల దేవి 95వ జయంతిని సత్యశోధక్ పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మట్లాడుతూ, పట్టుమని పది ఏండ్లు కూడా లేని చిరుప్రాయం నుండే గణితంతో వినూత్న ప్రయోగాలు చేసి, ఎందరినో తన ప్రతిభతో ఆకట్టుకొని, రెండు 13 అంకెల సంఖ్యలను గుణించి 28 సెకన్ల వ్యవధిలోనే సమాధానం చెప్పి సంచలనం సృష్టించిన శకుంతలా దేవి అపర మేధస్సుకు మారు పేరుగా నిలిచిందన్నారు. ఆరేళ్ల ప్రాయంలో యూనివర్సిటీ ఆఫ్ మైసూర్‌లో, ఎనిమిదేళ్లప్పుడు అన్నామల్కె వర్సిటీలో గణితంలో తనకున్న ప్రావీణ్యాన్ని ఆమె బహిరంగంగా ప్రదర్శించడం, 201 అంకెలున్న సంఖ్యకు 23వ వర్గాన్ని ఆమె తన మనసులోనే గుణించి 50 సెకన్లలో సమాధానం చెప్పి ప్రపంచం దృష్టిని ఆకర్షించిన గొప్ప మేధావి శకుంతలా దేవి అని కొనియాడారు.

గణితం, జ్యోతిషాలను అంశాలుగా తీసుకుని, ఆమే రాసిన ఫన్ విత్ నంబర్స్, ఆస్ట్రాలజీ ఫర్ యు, పజిల్స్ టు పజిల్ యు, మాథబ్లిట్, ఎవేకెన్ ద జీనియస్ ఇన్ యువర్ చైల్డ్, ఇన్ ద వండర్‌లాండ్ ఆఫ్ నంబర్స్ వంటి పుస్తకాలు తన గణిత పరిజ్ఞానంకు తార్కాణాలు అని తెలిపారు. దేశ విదేశాల విశ్వ విద్యాలయాల ప్రొఫెసర్లు సైతం తన గణిత శాస్త్ర ప్రతిభకు ఆశ్చర్య చకితులు అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన ఉపన్యాసం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

# ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పండి

హైదరాబాద్: సీఎం రేవంత్ హింసించే రాజు పులకేశిలా తయారైండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఇచ్చిన ఒక్క హామీని సైతం నిలబెట్టకోకుండా ప్రజలను మోసం చేశారని.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను హింసించే పులకేసి మాదిరిగా హింసిస్తుంటే.. ఏం తెలియనట్లుగా నటిస్తూ ఢిల్లీలో గప్‌చుప్ అయిపోయారని విమర్శించారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో ఆయనకు కేటీఆర్ సోమవారం బహిరంగ లేఖ రాశారు. అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చి, సబ్బండ వర్గాలకు చేసిన మోసం, అభివృద్ధి తెలంగాణను అవినీతి తెలంగాణగా మార్చినందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున యావత్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీని కేటీఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లలో ఘనంగా అభివృద్ధి చెందిన తెలంగాణకు విచ్చేస్తున్న రాహుల్ గాంధీకి.. పచ్చగా ఉన్న తెలంగాణ మీ ఏడాది పాలనలోనే ఏ విధంగా వందేళ్ల విధ్వంసానికి గురైందో మీ రాక సందర్భంగా ఒక్కసారి మీకు గుర్తు చేయదలచుకున్నా నన్నారు. ఎన్నికలకు ముందు తెలంగాణలో ఏ పిల్లాడికి కూడా కష్టమొచ్చిన సరే ఇలా పిలుస్తే అలా వస్తానని చెప్పి.. తీరా గద్దెనెక్కిన తర్వాత మా ప్రజల గొంతును తడిగుడ్డతో కోశారని ధ్వజమెత్తారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు ఇలా ఒక్కరంటే సమాజంలో అన్ని వర్గాలను నయవంచనకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో వచ్చిన మరుసటి రోజు నుంచే మీ నయవంచన స్వరూపం ఎలా ఉంటుందో ప్రజలకు రుచి చూపించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అంటూ ఊదరగొట్టి మూడు వందల రోజులు దాటినా సరే వాటిని అమలు చేయటం చేతకాక చేతులెత్తేశారని ఆరోపించారు. కాంగ్రెస్ కబంధ హస్తల్లో చిక్కుకొని తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు విలవిలలాడుతోందని.. అభయహస్తమని నమ్మబలికి భస్మాసుర హస్తంతో తెలంగాణ ప్రజలను నిండా ముంచారని.. అన్నారు. ఆరు గ్యారంటీలు, అభయ హస్తం అంటూ ఇక్కడి ప్రజలను మోసం చేసేందుకు ముందుగా ఢిల్లీ నుంచి వచ్చి నాంది పలకింది రాహుల్ గాంధీయేనని.. యథా రాజా తథా ప్రజా.. అన్న తరహాలోనే మీ బాటలోనే తెలంగాణ నాయకులు నడుస్తున్నారని విమర్శించారు.

# "సర్కార్" బడులు సమస్యలకు నిలయాలు.









**ఇంటర్నేషనల్ విద్యా విధానం అంటూ మాటలకే పరిమితం.**

**అంధకారంలో విద్యార్థుల విద్యాభ్యాసం.**

**ప్రభుత్వం పై అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ ఆగ్రహం.**

**ప్రభుత్వ బాలికల హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే.**

**మెనూ అమలు చేయకపోవడం పై సిబ్బంది నిలదీత.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 4:**

రాష్ట్రంలో సర్కార్ బడులు సమస్యలకు నిలయంగా మారాయని, ఇంటర్నేషనల్ విద్యా విధానం అందిస్తామన్నా రేవంత్ సర్కార్ మాటలకే పరిమితం అయింది అని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఫలితంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

నగరంలోని కోటగల్లి ప్రభుత్వ బాలికల హై స్కూల్ ను ఎమ్మెల్యే సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. టీచర్స్ ఇష్టరాజ్యాంగ సెలవులు తీసుకోవడం, తరగతి గదుల్లో లేకపోవడం, పిల్లల హాజరు పట్టిక రెండు రోజుల నుండి హాజరు వేయకపోవడంపై ఎమ్మెల్యే మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం మేను ప్రకారం పెట్టక పోవడం గమనించి సంబధిత సిబ్బందిని నిలదీశారు. సోమవారం విద్యార్థులకు గుడ్డు, సాంబర్ పెట్టాలి కదా, ఎందుకు పెట్టలేదని ప్రశ్నించగా, మెస్ బిల్లులు రావడం లేదని చెప్పడంపై ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ల పైన, కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పైన లేదన్నారు. పెండింగ్ లో ఉన్న మిడ్ డే మిల్స్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోటగల్లీ గర్ల్స్ హై స్కూల్ అంటే ఒకప్పుడు మంచి పేరుందని కానీ ఇప్పుడు పాఠశాలలో కనీస మౌలిక సౌకర్యాలు కరువయ్యాయని అన్నారు. తరగతి గదులలో కనీసం లైట్స్ కూడా లేవని, విద్యార్థులు చీకటిలో విద్యను అభ్యశించాల్సిన పరిస్థితి ఉందన్నారు. భవనం శిథిలవస్థకు చేరిందని, ఎప్పుడు కూలిపోతాయో అనే భయంలో విద్యార్థులు ఉన్నారని అన్నారు, దాదాపు ఏడువందల సంఖ్య ఉన్న పాఠశాలలో కేవలం ఆరు టాయిలెట్స్ ఉండటం దారుణం అన్నారు. గతంలో విద్యుత్ షాక్ తో ఒక విద్యార్థిని చనిపోయిందని, ప్రస్తుతం కూడా కరెంటు వైర్లు వేలాడటం పై అధికారులపై మండిపడ్డారు. వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా విద్యాధికారి అన్ని ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మిడ్డే మిల్స్ కింద ఒకటో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు బిల్స్ చెల్లిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం

తొమ్మిది, పదోతరగతి విద్యార్థులకు కూడా బిల్స్ చెల్లించక పోవడంతో బకాయిల వల్ల కాంట్రాక్టర్లు నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించలేక పోతున్నారని వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న మిడ్డే మిల్స్ బిల్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ సాయ రెడ్డి తదితరులు ఉన్నారు.



# టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిగా సుమన్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 4:**

టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిగా సుమన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ హైదారాబాద్ లో సోమవారం జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకుంది. అలాగే జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా పెద్దోళ్ల నాగరాజును నియమించారు. ఈ సందర్భంగా వారిని టీఎన్జీవో రాష్ట్ర, జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, టీఎన్జీవో నాయకులు గైని గంగారాం, ఉమాకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.



## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 4:**

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అదనంగా హమాలీలను నియమించు కోవాలని అన్నారు. వరి ధాన్యం లో చెత్త లేకుండా జల్లెడ (ప్యాడి క్లీనర్) పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసే ముందు ధాన్యం తేమశాతం కొలవాలని తెలిపారు. ధాన్యం తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా ప్రతీ బస్తా 40.600 కిలోలు తూకం వేయాలని అన్నారు. తూకం వేసిన బస్తాలను లారీల్లో నింపి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, తహసీల్దార్ జనార్ధన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవానికి కృషి.




**సమన్వయ సమావేశంలో సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి.**

**సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే వినియోగించాలని పిలుపు.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, నవంబర్ 4 :**

రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడిన తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవం చేకూర్చేందుకు అన్ని వర్గాల వారు తమవంతు తోడ్పాటును అందించాలని ఆ సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం విత్తనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓ లతో చైర్మన్ అధ్యక్షతన నిజామాబాద్, కామారెడ్డితో కూడిన ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశం జరిగింది. 2024 -2025 యాసంగి సీజన్ లో విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు ఆయా పంటల సాగుకు అవసరమైన విత్తనాలను సరఫరా చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించి, సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించేలా నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో 1976 లో ప్రభుత్వం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థను నెలకొల్పిందని గుర్తు చేశారు. తదనుగుణంగానే నాణ్యమైన విత్తనాలకు విత్తనాభివృద్ధి సంస్థ మారుపేరు అనే నమ్మకాన్ని పొందగలిగిందని అన్నారు. ప్రైవేట్ కంపెనీల విత్తనాలు మొలకెత్తక పెట్టుబడులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలా జరిగిన సందర్భాల్లో ప్రైవేట్ కంపెనీలు ఎలాంటి బాధ్యత వహించవని అన్నారు. విత్తన చట్టంలో అనేక లొసుగులు నెలకొని ఉండడం వల్లే ప్రైవేట్ కంపెనీలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని చైర్మన్ అన్వేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విత్తన చట్టంలో సమగ్ర మార్పులు తెచ్చేలా చూస్తామన్నారు. రైతులు ప్రైవేట్ కంపెనీల విత్తనాలను కొని మోసపోవద్దని, విత్తనాభివృద్ధి సంస్థ అందించే నాణ్యమైన విత్తనాలనే వినియోగించాలని హితవు పలికారు. అందరి సహకారంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను సీడ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓలు, సీడ్స్ కార్పొరేషన్, ఆగ్రోస్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.




# సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధం

హైదరాబాద్: తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధమయ్యింది. రోజూ ట్వీట్ల మీద ట్వీట్లు వదులుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ గతంలో చేపట్టిన సర్వేకు సంధించి ట్వీట్ను వదలడంలేదు. ప్రభుత్వం కూడా అది ఏమయ్యిందో చెప్పడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ అనుకున్న విధంగా బిసి గణనతో పాటు కుటుంబ సర్వే గణన నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా మొదలుకానుంది. అయితే ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేపడాతరని డిప్యూటీ సీఎం

బట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరించడం పై జిల్లాల కలెక్టర్లు, మంత్రులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను సమర్థవంతంగా నిర్వహించాలని భావిస్తోంది. దేశానికి ఆదర్శంగా తమసర్వే ఉంటుందని ప్రకటించారు. ఇప్పటికే పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారు లతో భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. సమగ్ర ఇంటింటి సర్వే పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరుస రివ్యూలు చేసారు. కులగణన కోసం స్కూల్ టైమింగ్ ముగిసిన తరువాత ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. పాఠశాల సమయం ముగిసిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు రోజుకు 5 నుంచి 7 ఇళ్లలో వివరాలను సేకరించేలా ప్లాన్ చేయాలని సూచించారు.

# టాలీవుడ్ బ్రదర్స్ టైపు



జాతీయ అవార్డు గ్రహీత, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన వ్యాఖ్యతో అటు బాలీవుడ్ ప్రముఖుల దృష్టిని ఆకర్షించాడు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో బాలీవుడ్, టాలీవుడ్ అన్నదమ్ముల తరహా అని వ్యాఖ్యానించారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. తద్వారా తనలోని సోదరభావాన్ని ప్రకటించాడు. సౌత్ - నార్త్ డిబేట్ నేపథ్యంలో దేశంలోని ఒక పెద్ద పాన్ ఇండియా స్టార్ వ్యాఖ్య ఇప్పుడు ఫిలింసర్కిల్స్ లో హాట్ టాపిక్‌గా మారింది. జాతీయ అవార్డు గ్రహీత, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన వ్యాఖ్యతో అటు బాలీవుడ్ ప్రముఖుల దృష్టిని ఆకర్షించాడు. ఇటీవలి ఇంటర్వ్యూలో అల్లు హీరో బాలీవుడ్ తో పోలుస్తూ, దక్షిణ భారత సినిమా ఎదుగుదల డామినేషన్ గురించి జరుగుతున్న చర్చను ఉఠంకించారు. తనకు టాలీవుడ్..బాలీవుడ్ అనే తేడా లేదు. బాలీవుడ్ అంటే అపారమైన గౌరవం ఉందని అల్లు అర్జున్ చెప్పకనే చెప్పాడు. మొత్తం భారతీయ చలనచిత్ర పరిశ్రమను ఒక సంస్థగా భావించే బన్ని బాలీవుడ్‌ను ఒక చిన్న రఫ్ ప్యాచ్ కోసం విమర్శించడం అన్యాయం. దశాబ్దాలుగా హిందీ పరిశ్రమ మనకు అద్భుతమైన సినిమాలను అందించిందని అన్నారు. ఇరు పరిశ్రమల మధ్య పరస్పర గౌరవం ఉండాలని కోరుకున్నారు. సౌత్- బాలీవుడ్ సినిమాలు ఒకదానితో ఒకటి బాగా ప్రభావితం అవుతాయి. మేం విభిన్న ప్రాంతాల నుండి సోదరులలాగా కలిసి మెలిసి ఒకరికొకరు అపార గౌరవంతో పని చేస్తున్నాం అని వ్యాఖ్యానించాడు. ముంబై కోకిలాబెన్ ఆసుపత్రిలో అమితాబ్ పుష్ప: ది రైజ్‌చిత్రంతో అల్లు అర్జున్ పేరు ఉత్తరాదినా మార్మోగింది. అతడు ఒక్కో సినిమాతో అనూహ్యంగా ఎదుగుతున్నాడు. 15 ఆగస్ట్ 2024న థియేటర్లలోకి రానుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తన పాన్ ఇండియా స్టార్ డమ్ ని మరింత విస్తరిస్తుందని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భావిస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహద్ ఫాజిల్ ఇందులో తమ పాత్రలను పునరావృతం చేస్తారు. దిశా పటాని ఇందులో ప్రత్యేక పాత్రలో నటిస్తోంది. ఈ సీక్వెల్ గంధపు చెక్కల స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కింది.

# అవకాశం సద్వినియోగం చేసుకుందా?



ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఈ అమ్మడు తెలుగు లో పలువురు యంగ్ హీరోలతో నటించి మెప్పించింది. అయితే ఈ మధ్య కాలంలో మాత్రం ఈ అమ్మడికి టాలీవుడ్ నుంచి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు. ఇదే సమయంలో బాలీవుడ్ లో ప్రయత్నాలు చేసిన ఈ అమ్మడికి అవకాశాలు దక్కాయి. తాజాగా సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా రూపొందిన యోధ సినిమాలో రాశి ఖన్నా నటించింది. నేడు యోధ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. యోధ సినిమా ఫలితం పై ఆధారపడి రాశి ఖన్నా హిందీ కెరీర్ ఆధారపడి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. గత వారం పది రోజులుగా యోధ సినిమా కోసం సిద్దార్థ్ మల్హోత్ర తో కలిసి ఉత్తర భారతంలో ప్రమోషన్ కోసం పలు కార్యక్రమాల్లో పాల్గొంది. ఆ సమయంలో యోధ సినిమా పై రాశి ఖన్నా చాలా నమ్మకం ను వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తర్వాత హిందీలో చేసిన సినిమా అంటూ కూడా ఆమె ప్రచారం చేసింది. బాలీవుడ్ లో యంగ్ స్టార్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా తో నటించే అవకాశం ను దక్కించుకున్న ఈ అమ్మడికి సక్సెస్ దక్కి మరిన్ని ఆఫర్లు వస్తాయా అనేది చూడాలి. బాలీవుడ్ లో ఇప్పటికే ఒకటి రెండు సినిమాలు కమిట్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# ఆసుపత్రిలో అమితాబ్




అమితాబ్ గుండె మీద కాకుండా అతని కాలులోని గడ్డపై యాంజియోప్లాస్టీ నిర్వహించారని తెలిసినట్టు సదరు కథనం పేర్కొంది. బిగ్ బి అమితాబ్ బచ్చన్ ఆసుపత్రిలో చేరారు. 81 ఏళ్ల బిగ్ బి ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేరారని ప్రముఖ జాతీయ మీడియా వెల్లడించింది. అమితాబ్ బచ్చన్ పరిధీయ(పెరిఫెరల్) గుండె కోసం చికిత్స పొందారు.. కరోనరీ హార్ట్ కోసం కాదు! అని కూడా సదరు జాతీయ మీడియా న్యూస్ 18 కథనం వెలువరించింది. అమితాబ్ గుండె మీద కాకుండా అతని కాలులోని గడ్డపై యాంజియోప్లాస్టీ నిర్వహించారని తెలిసినట్టు సదరు కథనం పేర్కొంది. ఆసుపత్రిలో చేరడానికి ఒక గంట ముందు బిగ్ బిలో ఒక పోస్ట్‌ను షేర్ చేసారు. ఇటీవల కనిపించిన వీడియోను కూడా బిగ్ బి షేర్ చేసారు. ఆంఖ్ ఖోల్కే దేఖ్ లో, కాన్ లగాకే సన్ లో, మార్ఘు ముంబై కి హెూగీ జై జైకార్, యే బాత్ అబ్ మాన్‌లో! అని అమితాబ్ మ్యాచ్ సమయంలో కొడుకు అభిషేక్ బచ్చన్‌తో కొన్ని మరపురాని క్షణాలను కలిగి ఉన్న వీడియోను షేర్ చేసారు. ఈ ఏడాది ప్రారంభంలో అమితాబ్ బచ్చన్ తన మణికట్టుకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. 2024 జనవరిలో తన బ్లాగ్‌లో అమితాబ్ ఇలా రాసారు. ఐఎస్‌పిఎల్ ను ప్రకటనలతో ప్రమోట్ చేసాం. ఫలవంతమైన మార్గంలో ఉంది. ఇందులో పాల్గొన్న యజమానులు సభ్యులందరూ చిరస్థాయిగా కలిసి ఉండాల్సిన అవసరం ఉందిఅని రాసారు. అయితే అమితాబ్ చేతికి సర్జరీ అయినా కానీ తన తదుపరి ప్రాజెక్ట్‌ల షూటింగుల్లో పాల్గొన్నారు. ఇటీవలి అమితాబ్ కూడా కోవిడ్ -19 తో పోరాడాడు. ప్రాజెక్ట్ కే (కల్కి) ప్రమోషన్స్ కోసం 2023 కామిక్ కాన్ కోసం శాన్ డియాగోకు ప్రయాణించకుండా అనారోగ్య సమస్యలున్నాయని అప్పట్లో వెల్లడించాడు. అమితాబ్ కల్కి 2989 చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సౌత్ - నార్త్ లో పలువురు అగ్ర కథానాయకుల సినిమాల్లో అమితాబ్ నటిస్తున్నారు.

# బుస్ బుస్ స్నేక్ బాబోయ్!



సిల్క్ ప్యాంట్ ధరించిన పీసీ దానికి కాంబినేషన్ గా స్టైలిష్ వైట్ క్రాప్ టాప్ ధరించి అందాల ఆరబోతతో బోల్డ్ గా కనిపించింది. అమెరికా కోడలు ప్రియాంక చోప్రా ముంబైలో అడుగుపెట్టింది. చాలా కాలానికి పుట్టింటికి తిరిగి వచ్చింది. ఇంతకీ దేనికోసం ఇలా వచ్చింది? అంటే.. ఒక లగ్జరీ బ్రాండ్ ఈవెంట్ కోసం ముంబైలో అడుగుపెట్టిన పీసీ.. ఇక్కడ అడుగుపెడుతూనే మైండ్ బ్లాక్ చేసింది. స్టిల్ ఫోటోగ్రాఫర్లు తన వెంట పడి మరీ ఫోటోషూట్లు చేసారు. తాజాగా రిలీజైన ఫోటోల్లో పీసీ రూపం కుర్రకారు గుండెల్లో గుబులు పెంచింది. సిల్క్ ప్యాంట్ ధరించిన పీసీ దానికి కాంబినేషన్ గా స్టైలిష్ వైట్ క్రాప్ టాప్ ధరించి అందాల ఆరబోతతో బోల్డ్ గా కనిపించింది. పోనీటైల్ హెయిర్ కట్, హైహీల్స్ లో స్పెషల్ గా కనిపించింది. దాదాపు ఏడాది తర్వాత భారతదేశాన్ని సందర్శించిన ప్రియాంక చోప్రా ప్రత్యేక కార్యక్రమంలో కెమెరాల ముందు నవ్వుతూ కనిపించింది. కెమెరాల వైపు చూస్తూ నమస్తే అంటూ అందరనీ పలకరించింది. తన లేటెస్ట్ విహారయాత్రకు సంబంధించిన ఫోటోలు వీడియోలు ఇన్‌స్టాలో వైరల్ గా షేర్ అవుతున్నాయి. అభిమానులు వ్యాఖ్యల విభాగంలో ప్రశంసల్లో ముంచేస్తున్నారు. ఇక అందరి కళ్లు పీసీ మెడలో ఉన్న ఆ గోల్డెన్ స్నేక్ నెక్లెస్ పైనే నిలిచాయి. ఒక పామును మెడలో వేసి చుట్టేసినట్టుగా ఎంత అందంగా డిజైన్ చేసారు? రియల్లీ స్టన్నింగ్ అంటూ ఫ్యాన్స్ ప్రశంసిస్తున్నారు. పీసీ మెడలో నెక్లెస్ చూసి పాము అనుకున్నాను అని ఒకరు వ్యాఖ్యానించగా, ఆ నెక్లెస్.. బుస్ బుస్ స్నేక్ బాబోయ్! అంటూ మరొకరు కొంటెగా కామెంట్ చేసారు. బల్గారీ స్టోర్ గ్రాండ్ లాంచ్ కోసం ప్రియాంక చోప్రా ముంబైలో అడుగుపెట్టడానికి కారణం.. ఈ కార్పొరేట్ కు ప్రపంచ బ్రాండ్ అంబాసిడర్‌లలో పీసీ కూడా ఒకరిగా ఉన్నారు.. ఇతర అంబాసిడర్‌లలో అన్నే హాత్వే, జెండయా, లిసా వంటి స్టార్లు ఉన్నారు. ప్రియాంక తన ఇన్‌స్టాలో తాను భారతదేశానికి ప్రయాణమవుతున్నానని ప్రకటించింది. తన కుమార్తె మాల్తీతో కలిసి ఉన్న సెల్ఫీని పీసీ షేర్ చేసింది.ముంబయి మేరీ జాన్.. ఇదిగో! అని వ్యాఖ్యానించింది. ఆ ఫోటోలు వైరల్ అయ్యాయి. కొన్ని గంటల తర్వాత తల్లీ కూతుళ్లిద్దరూ ముంబై విమానాశ్రయంలో కనిపించారు. కొద్దిసేపటికే వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ తర్వాత ప్రియాంక బీచ్ లో టోపీ ధరించి నలుపు రంగు దుస్తుల్లో కనిపించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. అక్కడ మాల్తీ ఆకుపచ్చ టాప్ ప్యాంటు కాంబోలో కనిపించింది. ప్రియాంక తన కూతురిని ఈసారి కెమెరాల ముందు దాచలేదు. తన కారులోకి వెళ్ళే ముందు ఫోటోగ్రాఫర్స్ అందరినీ ఆప్యాయంగా పలకరించింది. మాల్టీ భారత్‌లో పర్యటించడం ఇది రెండోసారి. గత ఏడాది ఏప్రిల్‌లో నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ లాంచ్ కోసం నిక్ - ప్రియాంక తమ చిన్నారి మాల్తీని వెంట తీసుకొచ్చారు.

# మనసంతా ప్రియురాలే!



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తమ్ముడిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు ఆనంద్ దేవరకొండ. టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తమ్ముడిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు ఆనంద్ దేవరకొండ. అతి తక్కువ సినిమాలతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ.. తనదైన శైలిలో అలరిస్తున్నారు. తన రూటే సెపరేట్ అన్నట్లు వరుస సినిమాలు చేస్తున్నారు. రీసెంట్ గా బేబీ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకున్నారు. సాయి రాజేష్ డైరెక్షన్లో తెరకెక్కిన కల్ట్ లవ్ స్టోరీ బేబీ.. గతేడాది రిలీజై బాక్సాఫీస్ వద్ద అనేక రికార్డులు సృష్టించింది. తక్కువ బడ్జెట్ తో రూపొంది.. భారీ లాభాలు సంపాదించింది. రెండు నెలల పాటు థియేటర్లలో రన్ అయిన ఈ మూవీతో ఆనంద్ దేవరకొండ కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు ఆయన మరో లవ్ స్టోరీ డ్యూయెట్ తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో మిథున్ వరదరాజ కృష్ణన్ డైరెక్టర్ గా పరిచయమవుతున్నారు. హాయ్ నాన్న ఫేమ్ రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తోంది. తాజాగా డ్యూయెట్ నుంచి క్రేజీ అప్డేట్ వచ్చింది. ఆనంద్ దేవరకొండ బర్త్ డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. యంగ్ హీరోకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనంద్ పోషిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్ ను రివీల్ చేశారు. మనసంతా ప్రియురాలను నింపుకున్న యువకుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్ లో కనిపిస్తున్నారు. పోస్టర్ అంతా ఆనంద్ ఉండగా.. మధ్యలో హీరోయిన్ కారిడార్ వద్ద నవ్వుతూ కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ కు సోషల్ మీడియాలో మంచి రివ్యూలు వస్తున్నాయి. చాలా రిఫ్రెషింగ్ గా ఉందంటూ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. త్వరలో ఈ సినిమా ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేస్తామని కూడా మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రస్తుతం డ్యూయెట్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ ఏడాదే విడుదల కానుంది. స్టూడియో గ్రీన్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. సహ నిర్మాతగా మధుర శ్రీధర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. జీవీ ప్రకాశ్ సంగీతాన్ని అందిస్తున్నారు. డిఫరెంట్ ప్రేమ కథగా రూపొందుతున్న ఈ డ్యూయెట్ సినిమాతో ఆనంద్ దేవరకొండ ఎలా అలరిస్తారో చూడాలి మరి.

# ఆ హిట్ సీక్వెల్‌కి చాలా టైం పట్టేనా..?

ఈ ఏడాదిలో ఖైదీ సీక్వెల్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని అంతా అనుకున్నారు. తమిళ స్టార్ హీరో కార్తీ, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ 2019లో వచ్చిన ఖైదీ సినిమా పాన్ ఇండియా రేంజ్ లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. అప్పటి నుంచి ప్రేక్షకులు ఖైదీ సీక్వెల్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఖైదీ తర్వాత లోకేష్ కనగరాజ్ గ్రాఫ్ అమాంతం పెరిగింది. దాంతో ఖైదీ సీక్వెల్ కి మరింత క్రేజ్ పెరిగింది. ఈ ఏడాదిలో ఖైదీ సీక్వెల్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని అంతా అనుకున్నారు. కానీ ఇప్పటి వరకు అందుకు సంబంధించిన ఎలాంటి హడావుడి లేదు. తాజాగా లోకేష్ కనగరాజ్ పుట్టిన రోజు జరిగింది. ఆ సమయంలో ఖైదీ సీక్వెల్ పై ప్రకటన ఉంటుందని అంతా భావించారు. కానీ నిరాశే మిగిలింది. ఖైదీ నిర్మాణ సంస్థ నుంచి లోకేష్ కనగరాజ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెబుతూ ఒక పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. కానీ అందులో ఖైదీ 2 విషయమై ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. దాంతో ఫ్యాన్స్ నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదిలో అసలు ఖైదీ 2 ఉంటుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం దర్శకుడు లోకేష్ కనగరాజ్ తలైవర్ 171వ సినిమాని




రూపొందించే పనిలో ఉన్నాడు. బాలీవుడ్ స్టార్స్ రణవీర్ సింగ్ కీలక పాత్రలో నటిస్తున్న తలైవర్ 171 తర్వాత ఖైదీ 2 సినిమాను పట్టాలెక్కించే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు విక్రమ్ మరియు లియో సీక్వెల్ లు కూడా ఉంటాయని సమాచారం అందుతోంది. విక్రమ్ తర్వాత లియో తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన లోకేష్ కనగరాజ్ ఆ స్థాయిలో మెప్పించడం లో విఫలం అయ్యాడు. లోకేష్ కనగరాజ్ మార్క్ మిస్ అయ్యింది .



# నిన్న డాన్స్ నేడు ఫైట్..!

విజయ్ బిన్నీ కొరియోగ్రఫీ అందించిన పాట చిత్రీకరణ నిన్నటితో పూర్తి అయ్యింది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా త్రిష హీరోయిన్ గా బింబిసార దర్శకుడు వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న విశ్వంభర సినిమా విడుదలకు ఇంకా చాలా సమయం ఉంది. అయితే షూటింగ్ మాత్రం బ్రేక్ లేకుండా స్పీడ్ గా సాగుతోంది. నిన్నటి వరకు ఫ్యామిలీ ఫంక్షన్ సాంగ్ చిత్రీకరణ జరిపారు. విజయ్ బిన్నీ కొరియోగ్రఫీ అందించిన పాట చిత్రీకరణ నిన్నటి తో పూర్తి అయ్యింది. ఆ షెడ్యూల్ పూర్తి చేసి కనీసం ఒక్క రోజు కూడా గ్యాప్ తీసుకోకుండా చిత్ర యూనిట్ సభ్యులు నేటి నుంచి యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కోసం ఏర్పాట్లు చేస్తున్నారట. భారీ యాక్షన్ సన్నివేశాల కోసం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. పాట చిత్రీకరణకు ముందు ఒక యాక్షన్ సన్నివేశాన్ని చిరంజీవి పై చిత్రీకరించిన విషయం తెల్సిందే. ఇప్పుడు మరో యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ కోసం దర్శకుడు సిద్ధం అవుతున్నాడు. చూస్తుంటే ఈ సినిమాలో భారీ యాక్షన్ సన్నివేశాలు పుష్కలంగా ఉన్నాయని, చిరంజీవి మార్క్ యాక్షన్ చూడబోతున్నామని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి కి ఐదుగురు చెల్లెలు ఉంటారట. విభిన్నమైన సోషియో ఫాంటసీ కథాంశంతో ఈ సినిమా ను దర్శకుడు వశిష్ఠ రూపొందిస్తున్నాడు.

# ఫ్యాన్స్‌కు నచ్చట్లే బుచ్చిబాబు!





కానీ రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా ఆలస్యం కావడంతో బుచ్చిబాబు కూడా రామ్ చరణ్ కోసం చాలా రోజులపాటు ఎదురు చూడాల్సి వచ్చింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ తన 16వ సినిమాను బుచ్చిబాబు దర్శకత్వంలో స్టార్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఎప్పటినుంచో వెయిటింగ్ లిస్టులో ఉన్న ఈ ప్రాజెక్టు మొత్తానికి సెట్స్ పైకి రాబోతోంది. అసలైతే గత ఏడాదిలోనే ఈ సినిమా ప్రాజెక్టు మొదలు కావాల్సింది. కానీ రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా ఆలస్యం కావడంతో బుచ్చిబాబు కూడా రామ్ చరణ్ కోసం చాలా రోజులపాటు ఎదురు చూడాల్సి వచ్చింది. ఇక మొత్తానికి సరైన ప్లాన్ సెట్ కావడంతో ఈ ప్రాజెక్టును మార్చి 20వ తేదీన మొదలుపెట్టబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు చాలా వరకు పూర్తి చేసుకున్న దర్శకుడు ఇప్పుడు రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేసి రెండు కీలకమైన ఎపిసోడ్స్ ను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. ఒక సీరియస్ డ్రామా సీన్ తోనే షూటింగ్ మొదలు కాబోతున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమాకు టైటిల్ కూడా ఇప్పటికే ఫిక్స్ చేసినట్లుగా తెలుస్తోంది. అయితే రామ్ చరణ్ మాత్రం ఇంకా ఆ టైటిల్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. దర్శకుడు బుచ్చిబాబు కథకు తగ్గట్టుగా 'పెద్ది' అనే టైటిల్ అనుకున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఇదే టైటిల్ తో గతంలో ఎన్టీఆర్ తో కూడా ఒక సినిమా రాబోతుంది అని చాలా రకాల గాసిప్స్ అయితే వచ్చాయి. అది కూడా బుచ్చిబాబు డైరెక్ట్ చేసే అవకాశం ఉందని కూడా ఇండస్ట్రీలో టాక్ అయితే వినిపించింది. నిజానికి బుచ్చిబాబు మొదట ఎన్టీఆర్ తోనే సినిమా చేయాలని అనుకున్నాడు. కానీ అతను రిజెక్ట్ చేయడంతోనే ఆ కథ రామ్ చరణ్ వద్దకు వెళ్ళింది అని కొన్ని మార్పులతో దర్శకుడు సరికొత్తగా సినిమా షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నట్లుగా మరొక రకమైన టాక్ అయితే వినిపిస్తోంది. ఇక ఇది ఎంతవరకు నిజమో కానీ మొత్తానికి ఈ టైటిల్ విషయంలో అయితే ఫాన్స్ నుంచి అంతగా పాజిటివ్ రియాక్షన్స్ అయితే రావడం లేదు. పెద్ది అనే టైటిల్ చాలా ఓల్డ్ గా ఉంది అని ఈ టైటిల్ అంతగా కిక్ ఇవ్వడం లేదు అనే విధంగా సోషల్ మీడియాలో రియాక్ట్ అవుతున్నారు.